# వెలమ సంక్షేమ శాఖ కార్పొరేషన్,చైర్మన్ గా
# జువ్వాడి నర్సింగ్ రావు నియామకం

**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్**

తెలంగాణలో వెలమ కమ్యూనిటీ సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటయింది. తాజాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం "వెలమ సంక్షేమ శాఖ కార్పొరేషన్"కు కొత్త చైర్మన్‌గా జువ్వాడి నర్సింగ్ రావు ను నియమించింది.




**ఏర్పాటు ఉద్దేశ్యం**
వెలమ సంక్షేమ శాఖ కార్పొరేషన్ (వెనుకబడిన తరగతుల వెలమ కార్పొరేషన్) ప్రధానంగా వెలమ సామాజిక వర్గం యొక్క ఆర్థిక, సామాజిక మరియు విద్యాపరమైన అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుంది.

**▪ ఈ కార్పొరేషన్ యొక్క లక్ష్యాలు**

**విద్యా సాయం**
వెలమ కులానికి చెందిన పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం మరియు విదేశీ విద్య కోసం ఉపకార వేతనాలు (Scholarships) అందించడం.

**ఆర్థిక తోడ్పాటు**
నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాల కింద రాయితీతో కూడిన రుణాలను అందించడం ద్వారా వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడం.

సామాజిక భద్రత కమ్యూనిటీలో ఉన్న పేదలు, వృద్ధులు మరియు వితంతువుల సంక్షేమం కోసం వివిధ ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం.

**వారసత్వ పరిరక్షణ**
వెలమల యొక్క సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటం మరియు కమ్యూనిటీలోని ప్రజలందరినీ ఏకీకృతం చేసేందుకు వేదికగా పనిచేయడం.

**వసతి సౌకర్యాలు**
విద్యార్థుల కోసం హాస్టళ్ల నిర్మాణం మరియు నిర్వహణ, అలాగే యాత్రికుల కోసం సత్రాల వంటి వసతి సౌకర్యాలను కల్పించడం.

**▪ అధికారిక ప్రోటోకాల్ మరియు హోదా**

**ముఖ్య అతిథి**
జిల్లా లేదా రాష్ట్ర స్థాయిలో జరిగే ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు వీరు ప్రత్యేక ఆహ్వానితులుగా లేదా ముఖ్య అతిథిగా పాల్గొనే అవకాశం ఉంటుంది.
సమావేశాల నిర్వహణ కార్పొరేషన్ డైరెక్టర్ల బోర్డు సమావేశాలకు చైర్మన్ అధ్యక్షత వహిస్తారు.
సంక్షేమ పథకాల అమలు మరియు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో వీరు కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**ప్రభుత్వంతో సమన్వయం**
సంబంధిత సంక్షేమ శాఖ మంత్రి మరియు ఇతర ఉన్నతాధికారులతో కలిసి తన కమ్యూనిటీ సమస్యలను పరిష్కరించేందుకు వీరికి ప్రత్యేక ప్రోటోకాల్ అధికారం ఉంటుంది.

**జీత భత్యాలు**

అందిన సమాచారం ప్రకారం,తెలంగాణ వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ యొక్క జీతభత్యాల వివరాలు ఈ విధంగా ఉంటాయి.ప్రభుత్వం ఇటువంటి నామినేటెడ్ పదవులకు నేరుగా "జీతం" అని కాకుండా గౌరవ వేతనం (Honorarium) మరియు ఇతర అలవెన్సులను కేటాయిస్తుంది.

**తాజా సమాచారం ప్రకారం అంచనా వేయబడిన వివరాలు**

గౌరవ వేతనం తెలంగాణలోని వివిధ సామాజిక సంక్షేమ కార్పొరేషన్ల చైర్మన్లకు నెలకు సుమారు -1,00,000 నుండి -2,25,000 వరకు గౌరవ వేతనం ఉండే అవకాశం ఉంది.

రాష్ట్రంలోని ముఖ్యమైన కమిషన్ల చైర్మన్ల జీతం గరిష్టంగా -2.25 లక్షల వరకు ఉంటుంది.

**వాహన సౌకర్యం**
అధికారిక పర్యటనల కోసం ప్రభుత్వం వాహనాన్ని లేదా వాహన నిర్వహణ కోసం ప్రత్యేక అలవెన్స్‌ను కేటాయిస్తుంది.

**సిబ్బంది**
కార్యకలాపాల నిర్వహణ కోసం పర్సనల్ సెక్రటరీ (PS) మరియు ఇతర సహాయక సిబ్బందిని ప్రభుత్వం నియమిస్తుంది.
నివాస వసతి హైదరాబాద్ లో ప్రభుత్వ క్వార్టర్స్ లో వసతి లేదా నిర్ణీత అద్దె అలవెన్స్ (HRA) లభిస్తుంది.

**ఇతర సౌకర్యాలు**
ఫోన్ బిల్లులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ మరియు అధికారిక పర్యటనల సమయంలో ప్రయాణ ఖర్చులు (TA/DA) ప్రభుత్వం భరిస్తుంది.

**పదవీ కాలం**
తెలంగాణ వెలమ సంక్షేమ శాఖ చైర్మన్ లేదా ఇలాంటి కార్పొరేషన్ల చైర్మన్ పదవీకాలం సాధారణంగా 2 సంవత్సరాల నుండి 3 సంవత్సరాల వరకు ఉంటుంది.

**నిర్ణయాధికారం**
ఈ పదవీకాలాన్ని నిర్ణయించే పూర్తి అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుంది.
ప్రభుత్వం జారీ చేసే జీవో (GO) ఆధారంగా ఈ పదవీకాలం మారుతూ ఉంటుంది.

**పదవీ విరమణ**
ప్రభుత్వం తలచుకుంటే గడువు ముగియకముందే పదవి నుండి తొలగించే అవకాశం కూడా ఉంటుంది.
ఖచ్చితమైన పదవీకాలం కోసం ఆయా సంస్థల నియామక ఉత్తర్వులను (Appointment Order)మరియు రూల్స్ లో పొందుపరుస్తారు.

## రైతు ముంగిట్లోశాస్త్రవేత్తలు కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సురేష్ డాక్టర్ హారిక

▪ మాసాయిపేటమండల వ్యవసాయ అధికారిని కవిత

కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయి పేట మే 6
మెదక్ జిల్లా మాసాయిపేట మండలంలోని గ్రామాలలో బుధవారం నాడు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వావిద్యాలం వారి ఆధ్వర్యంలో జరుగుతున్న "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం బొమ్మరం, పోతంపల్లి,అచ్చంపేట గ్రామాలలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ కే. సురేష్ హారిక (ప్రధాన శాస్త్రవేత్త నీటి నిర్వహణ విభాగం,) మాట్లాడుతూ పంటలలో రసాయన ఎరువుల వినియోగం తగ్గించి జీవ ఎరువులు వాడకం గూర్చి వివరించడం జరిగింది. వాన కాలంలో సన్న రకాల సాగు చేయాలని సూచించ నైనది . పంట మార్పిడి చేయడం వల్ల భూసారం మెరుగు పడుతుందని ,నెల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు.
నీటి ఆదా చేయడం గూర్చి తెలిపారు. డాక్టర్ హారిక శాస్రవేత (హార్టికల్చర్ విభాగం,) కూరగాయలు, పండ్ల తోటలు పెంపకం గురించి అవగాహన కల్పించడం జరిగింది. బొమ్మరం లో శాస్రవేత్త విజయ లక్ష్మి. పాల్గొన్నారు.సమగ్ర పంటలా యాజమాన్యం గురించి చర్చించడం జరిగింది. శాస్రవేత్త సుజాత సమతుల్య ఎరువుల వాడకం గూర్చి తెలుపనైనది.ఈ కార్యక్రమంలో పోతంపల్లి గ్రామ సర్పంచ్ మాధవ రెడ్డి , బొమ్మరం సర్పంచి రమేష్ ,అచ్చంపేట సర్పంచ్ రేణుక ,అలాగే ఉప సర్పంచ్ స్వామి ,వార్డు మెంబెర్స్, వ్యవసాయ అధికారి కవిత , ఏ ఈ ఓ రజిత, అశోక్ పంచాయతీ కార్యదర్శి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులను తనిఖీ చేసిన విప్ ఆది శ్రీనివాస్

కరపత్రం ప్రతినిధి వేములవాడ



వేములవాడ పరిధిలోని పలు రైస్ మిల్లులను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు, మిల్లింగ్ ప్రక్రియను పరిశీలించి రైతులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. అదనపు లారీలు, వ్యాన్లు ఏర్పాటు చేసి ధాన్యం తరలింపును వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ తదితరులు ఉన్నారు.

## చందుర్తి సీఐగా కట్ల రవీందర్ బాధ్యతల స్వీకరణ

కరపత్రం ప్రతినిధి వేములవాడ



చందుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన జి. వెంకటేశ్వర్లు డీఎస్పీగా పదోన్నతి పొంది బదిలీ కావడంతో, ఆయన స్థానంలో కట్ల రవీందర్ బుధవారం చందుర్తి సర్కిల్ కార్యాలయంలో నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని సీఐ పేర్కొన్నారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఈనెల 8వ తేదీ నుండి ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభం కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు

కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట మే 6
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోనిశ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వెల్దుర్తి. ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్స్ కళాశాలలో ఎంపీసీ,బైపీసీ,సీఈసీ గ్రూపుల్లో తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం లో అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుంది8 మే2025 నుంచి ఇంటర్ అడ్మిషన్లు తీసుకోవడంజరుగుతుందిజూన్ 1 నుంచి తరగతులు ప్రారంభంజూన్ 30తో తొలివిడత ప్రవేశాలు ముగింపుఅడ్మిషన్ షెడ్యూల్అడ్మిషన్స్ ప్రారంభం మొదటి విడత మే8దరఖాస్తులకు చివరి తేదీ మే 31తరగతులు ప్రారంభం: జూన్ 1ప్రవేశాల నిబంధనలు ఇలాఇంటర్నెట్ మార్కుల మెమోల ఆధారంగా ప్రవేశాలు పొందవచ్చు. అయితే, ఒరిజినల్ ఎస్ఎస్సీ సర్టి ఫికెట్, టీసీ సమర్పించిన తర్వాతే అడ్మిషన్ ఖరారు ఆవుతుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరాలనుకునే విద్యార్థులు తప్పని సరిగా ఆధార్ సంఖ్యనుసమర్పించాలిప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొందే సమయంలో మత్తు పదార్థాలు వినియోగించబోమని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రుల నుంచి యాంటీ డ్రగ్స్ అఫిడవిట్ తప్పనిసరిగా తీసుకోవడం జరుగుతుందనిఅడ్మిషన్స్ కొరకు కళాశాల అధ్యాపక బృందం మరియు నాన్ టీచింగ్ సిబ్బందిని



శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వెల్దుర్తి. ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు తెలియజేయుచూనామని ఆయన తెలియజేశారు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్స్ కళాశాలలో ఎంపీసీ,బైపీసీ,సీఈసీ గ్రూపుల్లో తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం లో అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుంది8 మే2025 నుంచి ఇంటర్ అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుంది
జూన్ 1 నుంచి తరగతులు ప్రారంభంజూన్ 30తో తొలివిడత ప్రవేశాలు ముగింపుఅడ్మిషన్ షెడ్యూల్అడ్మిషన్స్ ప్రారంభం మొదటి విడతమే 8దరఖాస్తులకు చివరి తేదీ మే 31తరగతులు ప్రారంభం: జూన్ 1ప్రవేశాల నిబంధనలు ఇంటర్నెట్ మార్కుల మెమోల ఆధారంగా ప్రవేశాలు పొందవచ్చు. అయితే, ఒరిజినల్ ఎస్ఎస్సీ సర్టి ఫికెట్, టీసీ సమర్పించిన తర్వాతే అడ్మిషన్ ఖరారు ఆవుతుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరాలనుకునే విద్యార్థులు తప్పని సరిగా ఆధార్ సంఖ్యను సమర్పించాలిప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొందే సమయంలో మత్తు పదార్థాలు వినియోగించబోమని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రుల నుంచి యాంటీ డ్రగ్స్ అఫిడవిట్ తప్పనిసరిగా తీసుకోవడం జరుగుతుందిఅడ్మిషన్స్ కొరకు కళాశాల అధ్యాపక బృందం మరియు నాన్ టీచింగ్ సిబ్బందిని సంప్రదించగలరని వారు తెలియజేశారు

## 10 వరకు స్వీయ సెన్సెస్ నమోదు అవకాశం -- 11 నుంచి ఇంటింటికీ ఎన్యూమరేటర్ల సర్వే ప్రారంభం: మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి పిలుపు

కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 6
జమ్మికుంట: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనాభా గణన (సెన్సెస్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి పిలుపునిచ్చారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ముఖ్యమైన వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, జనాభా గణన 2026-27 కార్యక్రమంలో భాగంగా స్వీయ నమోదు (సెల్ఫ్ రిజిస్ట్రేషన్ ) చేసుకోవాలనుకునే వారికి ఈ నెల 10వ తేదీ వరకు ప్రత్యేక అవకాశం కల్పించామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని సూచించారు. స్వయంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవడం ద్వారా




సమయం ఆదా కావడంతో పాటు, వివరాలు మరింత ఖచ్చితంగా నమోదవుతాయని ఆయన వివరించారు.
అలాగే ఈ నెల 11వ తేదీ నుండి అధికారికంగా ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లే సిబ్బంది కుటుంబ సభ్యుల సంఖ్య, వయస్సు, విద్య, ఉపాధి, నివాస పరిస్థితులు తదితర వివరాలను నమోదు చేస్తారని చెప్పారు. ఈ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.
సర్వే సమయంలో ప్రజలు సహకరించి, నిజమైన పూర్తి సమాచారం అందించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. జనాభా గణన ద్వారా ప్రభుత్వానికి సమగ్ర సమాచారం లభించి, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ప్రత్యేకంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు ముందుండి ఈ కార్యక్రమానికి సహకరించాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే ఈ మహత్తర కార్యక్రమం విజయవంతం అవుతుందని కమిషనర్ మల్లికార్జున స్వామి స్పష్టం చేశారు.

## రైతులకు అండగా ఉంటాం...వొడితల ప్రణవ్..

కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 6

- ప్రమాదం జరిగిన స్థలం పరిశీలన,రైతులను ఆదుకోవాలని అధికారులకు సూచన..
- కన్నీటి పర్యంతమైన రైతులను ఓదార్చిన ప్రణవ్ బాబు..
- రైతు ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి కష్టం రానివ్వం..

రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందని,మంగళవారం నాడు వావిలాల నుండి వంతడుపుల వెళ్ళే రహదారిలో జరిగిన ప్రమాదం తెలిసిన వెంటనే అధికారులను రైతులను ఆదుకోవాలని ఆదేశించామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడతల ప్రణవ్ అన్నారు.బుధవారం నాడు ప్రమాదం జరిగిన ప్రదేశానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి రైతులతో మాట్లాడారు.ప్రమాదానికి గల కారణాలను,పంట నష్ట పోయిన తీరును రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రణవ్ ను చూడగానే రైతులు



కంటతడి పెట్టగా వారిని ఓదార్చారు.ఇది పూర్తిగా రైతు ప్రభుత్వమని రైతులు అధైర్యపడవద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అధికారులకు ఫోన్ చేసి త్వరితగతిన నష్ట పరిహారం అందేలాగా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామ సర్పంచ్ అర్జున్,తనుగుల గ్రామ సర్పంచ్ కిరణ్,వార్డ్ సభ్యులు,మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు మెలుగురీ సదయ్య,డైరెక్టర్లు,మండల,పట్టణ అధ్యక్షులు పరశురామ్, రమేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జు,సీనియర్ నాయకులు దేశిని కోటి,రాకేష్ రెడ్డి,సాయిని రవి,పూరేళ్ళ రాకేష్,పొనగంటి మధు,నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

